

హనుమకొండ : బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



గుడికుంట తండాలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



సభలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# మ్యానిఫెస్టోలో లేని పథకాలూ అందించాం

- పేదల పక్షాన నిలబడే ఏకైక పార్టీ బీఆర్ఎస్
- రూ.5 వేల కోట్లతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- మేయర్ గుండు సుధారాణితో కలిసి ఇంటింటా ప్రచారం

గిర్మాజీపేట, నవంబర్ 3 : గతంలో మ్యానిఫెస్టోలో లేనటువంటి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలను పేదలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి 29వ డివిజన్ రామన్నపేట బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి మ్యానిఫెస్టో కరపత్రాలతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 5 వేల కోట్లతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికే నగరాన్ని ఎడ్యుకేషనల్, టూరిజం హబ్, కల్చరల్, ఐటీ హబ్‌గా మార్చామన్నారు. ప్రతిపక్షాల నాయకులు పసలేని విమర్శలు చేస్తూ, పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని, వారిని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. అనంతరం మేయర్ సమక్షంలో మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో 150 మందికి దాస్యం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి నార్లగిరి రమేశ్, 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్, తాళ్లపల్లి రమేశ్, రాచర్ల రాము, వాడుక నాగరాజు, గట్టు చంద్రు, కొప్పు సతీశ్, ఎస్‌కే రహమాన్‌పాషా, రుద్ర శ్రీనివాస్, పూజారి కుమారస్వామి, మామునూరి రాజు, మాల్వే రాజు, ఎండీ తహసీనా, నక్క జ్యోతి, ప్రశాంత్, కరుణాకర్, అరుణ్, ఆనంద్, రాజ్‌కుమార్, వరుణ్, శివ, ఎలీషా, అడుప విజయ్, స్వప్న, వనిత, సరిత పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..

వరంగల్ : సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని దాస్యం అన్నారు. 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజీవ్ కాలనీ, ముదిరాజ్ వీధిలో తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఆపదలో ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటున్నామన్నారు. కుమ్మరి సదానందం ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 11వ డివిజన్ నాయకులు మాల కుమ్మరి పరశురాములు, బైరపాక ప్రశాంత్, గన్నారపు కమల్, అయేషా, దీపు, ఫాతిమా, విద్య, నాగరాజు, సుకుమార్, వాసు, దేవి పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి కృషి..

హనుమకొండ : మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, తెలంగాణ అభివృద్ధి ఆగొద్దంటే పార్టీకి అండగా నిలువాలని చీఫ్ విప్ విజ్ఞప్తి చేశారు. అదాలత్, చోటీ మసీద్, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, మసీద్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో తనకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీలకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు మైనారిటీల పూర్తి మద్దతు ఉందన్నారు. కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు పాల్గొన్నారు.

# గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

- ఎస్టీలను వర్గీకరిస్తామంటున్న రేవంత్‌రెడ్డి ఓ రాజకీయ బ్రోకర్
- వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలన్నందుకు బుద్ధి చెప్పాలి
- ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 3: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేపడుతామంటున్న టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నాడని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బ్రోకర్‌గా మారిన రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పాలకుర్తి మండల దుబ్బతండా(ఎస్పీ), గుడికుంట తండా, గోపాలపురం, నారబోయిన గూడెం గ్రామాల్లో ప్రర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి గిరిజనులు సంప్రదాయ రీతిలో బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ నీరాజనం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలోని మారుమూల పల్లెలు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున కేటాయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు నిధులు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. గిరిజన బిడ్డలకు ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించామని, వారి కోరిక మేరకు మరిన్ని తండాలను పంచాయతీలుగా గుర్తించామన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని, వీరికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో గిరిజన రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినా అమలు చేయడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని ఎర్రబెల్లి విమర్శించారు. తండాల్లో సాగు, తాగు నీరు, కనీస సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. తండాలకు, ఆవాస ప్రాంతాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపానన్నారు. మిషన్ భగీరథ ద్వారా తండాల్లో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ గుడికి రూ.10 కోట్లు మంజూరు చేశామని ఆయన గుర్తు చేశారు. ఆసరా పథకంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ అందిస్తున్నామన్నారు. అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎర్రబెల్లి ప్రజలకు పిలుపునిచ్చారు.

**నూతన జీపీ భవన నిర్మాణాలకు నిధులు..**

గ్రామపంచాయతీలుగా మారిన తండాల్లో నూతన జీపీ భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. గ్రామాలతోపాటు తండాల్లోనూ నర్సరీలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వారిని పట్టించుకోవద్దని సూచించారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా బ్యాగులను అందిస్తున్నానని చెప్పారు. సీఎం కేసీఆర్‌కు గిరిజనులు అండగా నిలబడాలని ఆయన కోరారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలంటున్న కాంగ్రెస్ నేతలకు గుణపాఠం చెప్పాలని, నిరంతర విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని దయాకర్‌రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, యూత్ ఇన్‌చార్జి ఎర్రబెల్లి వినయ్‌రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సర్పంచ్‌లు బానోత్ యాకూబ్, కాంతి, మేడిద రజిత, చెరిపెల్లి రజిత అనిల్, కోస రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రమేశ్, భోజ్యా, మూర్తి, గంగమ్మ, బానోత్ శంకర్, ఠాకూర్, దేవేందర్, హనుమంతు, వీరన్న, మోహన్, జైతురాం, బానోత్ వెంకటి, రాములు, బానోత్ రమేశ్, చిక్కుడు సమ్మయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో ముందుంచుతా
- అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



పత్తేషాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

రఘునాథపల్లి, నవంబర్ 3 : ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం పత్తేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మీతండా, రామచంద్రగూడెం, మాధారం, దాసన్నగూడెం సోమయ్య కుంటతండా, ఖిలాషాపురంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారని, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యేగా సేవలందిస్తానని అన్నారు. గతంలో మంత్రి, డిప్యూటీ సీఎంగా ప్రజాసేవ చేశానని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశానని వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. నాడు రఘునాథపల్లి, లింగాల ఘనపురం మండలాలు జనగామ నియోజకవర్గంలో ఉండేవని, నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌లో నియోజకవర్గంలో ఉన్నందున అభివృద్ధి చేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సీసీ రోడ్లు, అంతర్గత లింక్‌రోడ్లను ఆరు నెలల్లోనే వేయిస్తానన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. కాగా, బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలకు హాజరైన కడియం శ్రీహరికి ప్రజలు నీరాజనం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, మండలాధ్యక్షుడు రమేశ్‌యాదవ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రాంబాబు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్



- సంక్షేమం, అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గీసుగొండ, సంగెం మండలంలో ఎన్నికల ప్రచారం

గీసుగొండ : సూర్యతండాలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి నృత్యాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

గీసుగొండ/సంగెం, నవంబర్ 3 : పరకాల నియోజకవర్గం ప్రజలే తన బలం, బలగం అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలంలోని కొమ్మాల, సూర్యతండా, విశ్వనాథపురం, నందనాయక్‌తండా, దస్రుతండా, సంగెం మండలంలోని వంజరపల్లి, కృష్ణానగర్, చింతలపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మనకు ఏం చేసిందో ఆలోచించాలని కోరారు. ఇప్పుడు మళ్లీ ఒక్క చాన్స్ ఇవ్వండి అంటూ మోసపూరిత హామీలను ఇస్తున్నారని, జాగ్రత్త ఉండాలన్నారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 24 గంటల కరెంటు ఎట్ల ఇస్తుందని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతున్నదన్నారు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఇప్పటికే మూడు నియోజకవర్గాలు మారి వచ్చాడని, ఆయనను నమ్మితే గ్రామాలు మళ్లీ అంధకారంలోకి వెళ్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వాంకుడోత్ రజిత, వీరాటి కవిత, అంకతి నాగేశ్వర్‌రావు, బదావత్ అమ్మి, కేలోత్ సరోజన, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండలాధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వీరాటి లింగారెడ్డి, గ్రామాల అధ్యక్షులు రాజ్‌కుమార్, వినోద్, గుగులోత్ రాజు, భూక్యా అఖిల్, మోతీలాల్, సమన్వయ కమిటీ సభ్యులు బోడకుంట్ల ప్రకాశ్, రడం భరత్, రవీందర్‌రెడ్డి, ముంత రాజయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు కుమారస్వామి, వీరస్వామి, బాల్‌రాజు, నర్సింగం, తిరుపతి, రవీందర్‌రెడ్డి, స్వామి, రవీందర్, రమేశ్, కృష్ణారెడ్డి, సురేందర్, భిక్షపతి, వీరన్న, చంద్రారెడ్డి, రమేశ్, ఎల్లా స్వామి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, సర్పంచ్‌లు పెంతల స్రవంతి అనిల్, కొడారి మోహన్, ఎంపీటీసీలు గుగులోత్ వీరమ్మ-గోపీసింగ్, బొమ్మ పావనీయుగేంధర్, కందకట్ల నరహరి పాల్గొన్నారు.